ప్రజాశక్తి
ఆదివారం 29 జనవరి 2023 5 శ్రీ సత్యసాయి

అధ్యయన కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ శ్యాముల్ ఆనందకుమార్

వినతులు, అభ్యంతరాలను స్వీకరించిన ఏకసభ్య కమిషన్

ప్రజాశక్తి-పెనుకొండ

బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలోని భువన విజయం సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం ఏకసభ్య కమిషన్ అధ్యయన సమావేశం నిర్వహించారు. కమిషన్ ఛైర్మన్ శ్యాముల్ ఆనంద్ కుమార్ ఐఎఎస్(రిటైర్డ్) అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, కలెక్టర్ పి.బసంత్ కుమార్, సబ్ కలెక్టర్ నవీన్, బిసి సంక్షేమ శాఖ అధికారి నిర్మలాజ్యోతి, లైజనింగ్ అధికారులు మస్తాన్, రాజకుళ్లయప్ప, సత్యనారాయణ బోయ, వాల్మీకి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై శామ్యూల్ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ సభ్యులు ఆయా వర్గాల ప్రజల నుంచి అభిప్రాయాలు, ప్రతిపాదనలు స్వీకరించారు. బోయ, వాల్మీకి సంఘాల నేతలు, గిరిజన సంఘాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరై వారి అభిప్రాయాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘాల నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, బోయ ఈశ్వరయ్య తదితరులు మాట్లాడుతూ వాల్మీకి కులస్తులు దేశవ్యాప్తంగా ఎస్సీలుగానూ, కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీలుగానూ పరిగణించబడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఐదు జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతంలోల నివసించే వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని బోయలందరినీ ఎస్టీలుగా గుర్తించాలని కోరారు. వాల్మీకుల వాస్తవ స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదికను అందజేసి తమ వర్గాలకు న్యాయం చేయాలని పలువురు వినితులను అందజేశారు. ఎస్టీ సంఘాల ప్రతినిధులు కూడా వారి వాదన కమిషన ముందు వినిపించారు. గిరిజన సంఘాల నేతలు, సర్పంచి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ వాల్మీకి పెద్దలు చదువుకు దూరం ఉన్నామని చెబుతున్నారని ఎస్టీ జాబితాలోకి చేరిస్తే చదువు వస్తుందా అని ప్రశ్నించారు. గిరిజన ప్రజా సంఘాల నాయకులు హరిలాల్ నాయక్, రంజిత్ నాయక్‌లు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : కలెక్టర్

పుట్టపర్తి రూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను జిల్లాలో అర్హులైన లబ్ధిదారులు అందరికీ అందజేస్తున్నామని కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నాడు కలెక్టరేట్ ఛాంబర్‌లో ఎన్ఎల్ఎం బృందం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇందులో కేంద్ర బృందం సభ్యులు ప్రదీప్‌కుమార్, సంతోష్ కుమార్ ప్రదాస్, ఉమ్మడి జిల్లాల జడ్పీ డిప్యూటీ సీఈవో సూర్యనారాయణతో పాటు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాలు ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి వారం సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతూ ఉందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటివరకు 3.65 లక్షల కుటుంబాలకు జాబ్‌కార్డ్స్ అందించామన్నారు. 146.40 కోట్లు వేతనాలు చెల్లించామని తెలిపారు. అమత సరోవర్, వాటర్ షెడ్డు వైఎస్ఆర్ జలకళ పథకాలపై ప్రగతి నివేదికలను వివరించారు, ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఎంఎ పీడీ రామాంజనేయులు డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, డిపిఒ విజయ్ కుమార్, హౌసింగ్ అధికారి నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెనుకొండ కోటపై టిడిపి జెండా ఎగరాలి

బికె పార్థసారధికి చంద్రబాబు దిశానిర్ధేశం

పార్థసారధితో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు

పెనుకొండ : గెలుపే లక్ష్యంగా పని చేసి పెనుకొండ కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయాలని టిడిపి అధినేత చంద్రబాబు పిలుపునిచ్చినట్లు జిల్లా అధ్యక్షులు బికె పార్థసారధి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఇన్‌ఛార్జిలతో చంద్రబాబు చేపట్టిన 'వన్ టూ వన్' కార్యక్రమంలో భాగంగా శనివారం విజయవాడలోని చంద్రబాబు నివాసంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి సమావేశమయ్యారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను చంద్రబాబుకు అంశాల వారీగా వివరించారు. ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల్లో వస్తున్న స్పందనకు సంబంధించిన అంశాలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. . ఇందుకు చంద్రబాబు స్పందిస్తూ రానున్న ఎన్నికల్లో పెనుకొండ కోటపై టిడిపి జెండా ఎగురవేయడానికి అన్నివిధాలా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారన్నారు. అంతేగాకుండా రానున్న ఎన్నికల సమయం చాలా కీలకమైనదని, ఎప్పుడు ఎన్నికలొచ్చినా ఎదుర్కొనేందుకు కార్యకర్తలను సంసిద్ధం చేయాలని సూచించారన్నారు.

'జగనన్నచేదోడు'కు గడువు పెంచాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

చిలమత్తూరు : జగనన్న చేదోడు పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు మరో 10 రోజులు గడువు పెంచాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎఎస్ఒ భారతి, విఆర్ఒ ప్రవీణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జగనన్న చేదోడు పథకానికి అనేక ఆంక్షలు పెట్టి 27వ తేదీతో గడువు ముగించడంతో అనేక మంది లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా అర్హులుగా ఉన్న రజకులు, దర్జీలు, కులవృత్తులు చేస్తున్న నాయీ బ్రాహ్మణులందరూ వారి పని ప్రదేశాల్లో తమ వృత్తులు చేసుకుంటూ బతుకుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజులే గడువు ఇచ్చి కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత సమయంలో సచివాలయాల్లో అందజేయాలని సూచించారన్నారు. అయితే గడువులోగా ఆయా ధ్రువీకరణ పత్రాలు పొందలేక మండలంలో వందలాదిమంది పథకానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే మరో 10 రోజులు సమయాన్ని పొడిగించి అర్హులందరికీ పథకం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు లక్ష్మీనారాయణ, రామచంద్ర, అనంద్, నారాయణప్ప, ధర్మేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఇక్బాల్‌కు పితృవియోగం

ఎమ్మెల్సీ తండ్రి షేక్ గౌస్‌సాబ్ (పాతచిత్రం)

హిందూపురం : ఎమ్మెల్సీ షేక్ మొహమ్మద్ ఇక్బాల్ తండ్రి షేక్ గౌస్ సాబ్ అనారోగ్యంతో శనివారం మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఓ ప్రయివేటు అసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు. ఈనేపథ్యంలో శనివారం పట్టణంలోని 12వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతున్న సమయంలో తండ్రి మరణవార్త రావాడంతో ఎమ్మెల్సీ ఒక్కసారిగా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీంతో వెంటనే కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.

సమస్యలు పరిష్కరించని సమావేశాలెందుకు..?

కౌన్సిల్‌లో అజెండా పేపర్లు చింపి నిరసన

పుట్టపర్తి అర్బన్ : సమస్యలు పరిష్కరించనప్పుడు కౌన్సిల్ సమావేశాలు ఎందుకని.. టిడిపి ఫ్లోర్ లీడర్, 20వ వార్డు కౌన్సిలర్ రత్నప్పచౌదరి అజెండా పేపర్లు చింపి వేస్తూ నిరసన తెలిపారు. అనంతరం సమావేశాన్ని వాకౌట్ చేశారు. ఛైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన శనివారం పుట్టపర్తి నగర పంచాయతీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నప్ప చౌదరి మాట్లాడుతూ తన వార్డు పరిధిలోని పెద్ద కమలవారిపల్లిలో మోకాలు లోతు గుంతలు పడి ద్విచక్ర వాహనాలు కూడా పోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వీధిలైట్లు వేయలేదన్నారు. తాగునీటి మోటర్లు చెడిపోయినాయని, కనీసం ఎవరైనా చనిపోతే శ్మశాన వాటిక లేదన్నారు. ఆయా సమస్యలను ఎన్నిసార్లు కౌన్సిల్ దృష్టికి తెచ్చినా ఫలితం లేకుండా పోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాకుండా టిడిపి వార్డులపై వివక్ష చూపుతున్నారని వాపోయారు. అనంతరం వాక్ అవుట్ చేసి వెళ్లిపోయారు. తర్వాత కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ శ్మశానానికి 3 ఎకరాలు నెల క్రితమే ఎమ్మెల్యే కేటాయించారన్నారు. కమిషనర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రహదారి నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరైందని, త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. బోరు వేయాలంటే గ్రామం చుట్టూ చెరువు నీరు ఉందని తగ్గిన వెంటనే వేస్తామన్నారు. కౌన్సిలర్లు సాయి గీత, సూర్యగౌడ్ మాట్లాడుతూ పారిశుధ్యంపై శ్రద్ధ చూపాలని. వీధిలైట్లు వేయించాలని కోరారు. వైస్‌ఛైర్మన్ తిప్పన్న, చెరువు భాస్కర్ రెడ్డి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు.

పిల్లల మదిని(ప)ండుగ

నృత్యాలు... నాటికలు, పాటలు..పద్యాలు, సంగీతం..సాహిత్యం, వార్తా రచన...వక్తృత్వం... ఇలా ఒకటేమిటి చిన్నారుల 'అనంత' ప్రదర్శనలతో బాలోత్సవం కనువిందు చేసింది. పిల్లల మోములో ఆనందం, తల్లిదండ్రుల కళ్లల్లో చెప్పలేనంత సంతోషంతో ఆ ప్రాంతం కళకళలాడింది. శనివారం రెండవ రోజు రెట్టించిన ఉత్సాహంతో చిన్నారులు అనంత బాలోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. పట్టపగ్గాల్లేనంత సంతోషంతో సందడి చేశారు. ఒక్క అవకాశం ఇస్తే తమ సత్తా ఏమిటో చూపిస్తామంటూ బాలోత్సవవేదిక ఎక్కేందుకు తహతహలాడారు. ఇసుమంతైనా ఉత్సాహం తగ్గకుండా ఒకరిని మించి మరొకరు ప్రత్యేకత చాటుకుంటూ, చూసిన వారంతా మెచ్చుకునేలా ప్రదర్శనలు చేశారు. ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న బాలోత్సవం పిల్లల మదినిండుగా పండుగను తెచ్చిపెట్టింది.

- 2వ రోజూ భలేభలేగా బాలోత్సవాలు
- అదే ఉత్సాహం... అంతే ఉల్లాసం
- ఉత్తేజభరితంగా పాల్గొన్న చిన్నారులు
- పిల్లలకు పట్టపగ్గాల్లేనంత ఆనందం
- ఆహూతులను కట్టిపడేసేలా ప్రదర్శనలు
- బాలోత్సవం నిర్వహణపై సర్వత్రా హర్షాతిరేకాలు

ప్రదర్శనను సెల్‌ఫోన్‌లో బంధిస్తూ..

వేషధారణలో చిన్నారులు

బహుమతులు అందిస్తున్న చామలూరి హరిత

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

బాలోత్సవాలు 2వ రోజు ఉత్తేజితపూరిత వాతావరణంలో కొనసాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు అలుపూసొలుపు లేకుండా పోటాపోటీగా ప్రదర్శనలు చేశారు. అకడమిక్, కల్చరల్ పోటీల్లో 1200 మంది చిన్నారులు పాల్గొని వారి తెలితేటలతో అందరినీ ఆకట్టుకున్నారు. కల్చరల్ పోటీల్లో తమ ప్రదర్శనలతో అందరినీ ఆకర్శించారు. నృత్య ప్రదర్శనలు అందరినీ ఉర్రుతలూగించాయి. నాటక ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేసే విధంగా పిల్లలు పోటీపడి ప్రదర్శించారు. జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలు, లఘు నాటికలు క్లాసికల్ డాన్స్, ఏకపాత్రాభినయం, రైమ్స్ అలాపనలు తెలుగు, ఇంగ్లీషు, షార్టు ఫిల్మ్ విశ్లేషణలు జరిగాయి. ఇక అకడమిక్‌లో వార్త రచన, మ్యాప్, వకృత్వ పోటీలు, క్విజ్ తదితర విభాగాల్లో జరిగిన పోటీల్లో విద్యార్థులు ఎంతో చురుగ్గా పాల్గొని ప్రతిభను చాటిచెప్పారు. ఉత్సహభరిత వాతావరణంలో జరుగుతున్న ఈ పోటీలను తిలకించేందుకు నగరవాసులే కాక జిల్లా నలుమూలల నుంచి అనేక మంది ఆర్ట్స్ కళాశాల మైదానంకు విచ్చేసి ఆసక్తిగా తిలకించారు. బాలోత్సవాల ప్రదర్శన, నిర్వహణ చాలా బాగుంది అంటూ అక్కడికొచ్చిన వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సృజనాత్మక ఆవిష్కృత వేదిక బాలోత్సవం

రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ చామలూరు హరిత, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూకోఠారి

పిల్లల్లో దాగున్న సృజనాత్మకతను ఆవిష్కృతం చేసే చక్కటి వేదికగా అనంత బాలోత్సవం నిలిచిందని రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ చామలూరు హరిత పేర్కొన్నారు. అనంత బాలోత్సవం రెండవ రోజు పోటీల్లో 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. అనంత బాలోత్సవ కమిటీ సభ్యులు కె.నాగేంద్ర ఆహ్వానితులుగా వ్యవహరించగా జిల్లా పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ చామలూరు హరిత, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బు కోఠారి, ప్రముఖ నాట్యాచారిణి సంధ్యామూర్తి, డాక్టర్ టిసిఎస్.సుమన్‌కుమార్, రచయితలు రాధేయ, మధురశ్రీ, కంబదూరి షేక్‌నబీరసూల్, ఎఆర్.రమణ, పట్నం శివప్రసాద్, రియాజుద్దీన్, ఎస్టీయు రామన్న, ఎపిటిఎఫ్ ప్రభాకర్, పట్నం ఉమామహేష్, చిలకలూరి దీవెన, అంకె శ్రీనివాసులు, నానీల నాగేంద్ర, ప్రజ్ఞాసురేష్, అనంత బాలోత్సవ కమిటీ కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి సావిత్రి, కోశాధికారి జిలాన్, కోటేశ్వరప్ప, రమణయ్య, లింగమయ్య, నాగేంద్ర, గోవిందరాజులు, సరళ, దేవేంద్రమ్మ, పరమేష్, నరసింహారెడ్డి, గిరి, హసీనా, చంద్రిక, లక్ష్మి, శివమ్మ హాజరై బహుమతులు ప్రధానం చేశారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అతిథుల చేత బహుమతులను అందించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్నగౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు. మంచి పౌరులను తీర్చిదిద్దితే మంచి సమాజాన్ని నిర్మించుకోవచ్చు సామాజిక స్పృహను పెంపొందించి పిల్లల్లో దాగున్న కళలను ఆవిష్కృతం చేసేందుకు కృషి చేసిన అనంత బాలోత్సవ కమిటీని అభినందిస్తూ జిల్లా పెన్షనర్స్ సంఘం తరుపున రూ.10 వేలు, తన వ్యక్తిగతంగా రూ.5 వేలు నగదు అందజేశారు. బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బుకోఠారి మాట్లాడుతూ పిల్లల ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ నిర్వాహకులను అభినందించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఇలాంటి బాలోత్సవాలు పిల్లలకు ఎంతో అవసరం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించాలంటే ఎంతో శ్రమ, ఖర్చులతో కూడుకున్న అంశం అన్నారు. పిల్లల్లో చూస్తున్న ఉత్సాహం, ఆనందం చూస్తుంటే రాబోయే ఏడాది మరింత పెద్ద ఎత్తున నిర్వహించే స్ఫూర్తిని కలుగుతోందన్నారు.

బహుమతులు అందజేస్తున్న బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూకోఠారి

రైతులకు న్యాయమైన పరిహారం చెల్లిస్తాం..:ఆర్డీఓ

కొత్తచెరువు : ముదిగుబ్బ – కోడూరు జాతీయ రహదారికి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించేందుకు కృషి చేస్తామని ఆర్‌డిఒ భాగ్యరేఖ తెలిపారు. శనివారం మండల పరిధిలోని మైల్ సముద్రం గ్రామ సచివాలయంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అలాగే బోరుబావులు, చెట్లకు సపరేటు పరిహారం చెల్లించాలని విన్నవించారు. ఇందుకు ఆర్‌డిఒ స్పందిస్తూ 32 మంది రైతులు 14.5 ఎకరాల భూమిని కోల్పోతున్నారన్నారు. వారందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, డిప్యూటీ తహల్దార్ వెంకట్‌రెడ్డి, వీఆర్వో ఇజ్జూర్, సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో అధిక దిగుబడి

గుడిబండ : చిరుధాన్యాల సాగు వల్ల రైతులకు మంచి దిగుబడితోపాటు అధిక లాభాలు వస్తాయని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు తెలిపారు. శనివారం మండల పరిధిలోని సిసి గిరి గ్రామంలో అంతర్జాతీయ చిరుధాన్యాల 2023 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2023 సంవత్సరంలో 250 ఎకరాల్లో క్లస్టర్ స్థాయి ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రైతులు పంట విత్తే దగ్గర నుండి కోత వరకూ చేపట్టాల్సిన వ్యవసాయ పనులపై సాంకేతిక సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం వల్లకలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు. చిరుధాన్యాలు సాగు చేయడం వల్ల అధిక దిగుబడులతోపాటు మార్కెట్ ధర స్థిరంగా ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు చిరుధాన్యాల ఆహారంగా తీసుకుంటే కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మడకశిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీకృష్ణ మిషన్, వ్యవసాయాధికారి తిమ్మప్ప, మడకశిర మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జయరామప్ప, సర్పంచి యంజేరేగౌడ్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, ఎపి మాస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, గోపాల్‌రాజ్, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు రాజకుమార్, అనిల్, కెటి.గౌడ్, రైతుల పాల్గొన్నారు.

భూమిని కాపాడుకోవాలి

'సేవ్ సాయిల్ నినాదం'తో పరిగి యువకుడి పాదయాత్ర

ప్రజాశక్తి-పరిగి

ప్రస్తుత సమాజంలో వ్యవసాయమే దండగ అంటున్న తరుణంలో రసాయన ఎరువులు, కెమికల్స్ నుంచి భూమిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పరిగికి చెందిన యువకుడు పవన్‌కుమార్ పిలుపునిచ్చారు. సేవ్‌సాయిల్ నినాదంతో పవన్‌కుమార్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ పాదయాత్ర చేస్తున్నాడు. ఇందులో భాగంగా ఆరు రాష్ట్రాలు దాటుకుని కర్ణాటక – ఆంధ్ర బోర్డర్ వైపుగా వెళ్తూ కలెక్టర్ బసంత్‌కుమార్‌ను శనివారం కలిసి తన లక్ష్యసాధనకు తమవంతు సహాయ, సహకారాలు కోరారు. ఆయన ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ సౌజన్యలక్ష్మి మండల కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మొక్క నాటారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ భూమి ఎంతో విలువైందన్నారు. అలాంటి భూమిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కావున వ్యవసాయంలో రసాయనాలు, ఫర్టిలైజర్స్ వాడకాన్ని తగ్గించేందుకు చైతన్యం తీసుకురావాలన్నారు. ఇలాంటి విపత్తులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే జమ్మూ, రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాలు పూర్తి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సరస్వతి, అగ్రికల్చర్ అధికారిణి విజయభారతి, ఎంఇఒ లక్ష్మీదేవి, డిటి లక్ష్మీనరసింహం, హొన్నంపల్లి సర్పంచి మంజునాథ్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న అధికారులు, పవన్‌కుమార్

జ్యోతులను ఊరేగిస్తున్న మహిళలు

ఘనంగా కోడి రంగనాథస్వామి జ్యోతుల ఉత్సవం

లేపాక్షి : మండలం పరిధిలోని సిరివరం గ్రామంలో వెలసిన కోడిరంగనాథ్ స్వామికి శనివారం జ్యోతుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కలశస్థాపన, హోమాలు అనంతరం గ్రామ వీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ మహిళలతో దీపోత్సవం నిర్వహించారు. తర్వాత శ్రీవారికి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ట్రస్టు సభ్యులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

స.హ. జిల్లా కన్వీనర్‌గా నరసింహమూర్తి

లేపాక్షి : మండల పరిధిలోని ఓబులాపురం గ్రామానికి చెందిన ఎ.నరసింహమూర్తిని జిల్లా కన్వీనర్‌గా నియమిస్తూ సమాచార హక్కు కార్యకర్తల సంఘం వ్యవస్థాపకులు ముత్తు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సమాచార హక్కు చట్టం కార్యకర్తలను ఒక వేదికపై తీసుకొచ్చి చట్టంపై గ్రామస్థాయిలో ప్రచారం చేస్తామన్నారు. అదేవిధంగా ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం సమాచారం సేకరించి అవినీతిపై చర్యలు తీసుకునే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కదిరిటౌన్ : కదిరి రూరల్ మండలం ఏరుకులవాండపల్లి సీతారాములు ఆలయ నిర్మాణానికి రూ.80వేలు విరాళం అందజేశారు. ఈమేరకు శనివారం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి రూ.50వేలు, ఎంపిపి అమర్నాథ్‌రెడ్డి రూ.30వేల మొత్తాన్ని ఆయన కమిటీ సభ్యులకు అందజేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని సైదాపురం హరిజనవాడలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామ దేవస్థానం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, సింగిల్‌విండో అధ్యక్షులు ఆంజనేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ఉట్లపరుష

రొద్దం : మండలంలోని పెద్దమంతూరు నది సమీపంలో ఉన్న సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం ఉట్ల పరుషను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రెండు రోజులుగా సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన ఉట్ల పరుషలో ఉట్లమానును ఎక్కేందుకు యువకులు ఎగబడ్డారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వచ్చి పరుషను తిలకించారు.

వైఎస్ఆర్ కిట్లు పంపిణీ

ఓబుళదేవరచెరువు : మండల పరిధిలోని అల్లాపల్లి పంచాయతీ గౌనిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సర్పంచి వెంకటరమణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగిరెడ్డి గారి జయమ్మ శనివారం వైఎస్ఆర్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. అలాగే శిశు ఆరోగ్యం పటిష్టంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రంగారెడ్డి, టీచర్ షమీం, ఆయా ధనమ్మ, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **DHARMAVARAM NASEEMA @ DADA NASEEM** W/o **TAJUDDIN,** Aged about 60 years, Indian Muslim, residing at D.No.10-845-2, Dharmavaram Street, Kadiri town & Mandal, Sri Satya Sai District. A.P. I have been issued Passport bearing No.F9070122. In this Passport only my name was mentioned as **DADA NASEEMA** my nick name is DADA and it is not my Surname both the names are one and same and it belongs to me only. The concern authorities to accept my name as per my identity proops to change my name is my passport as **DHARMAVARAM NASEEMA** instead of DADA NASEEMA

In The Court of The Principle District Judge: Anantapur

G.W.O.P.No.2 /2023

(In the matter of granting permission. to the petitioner who is a natural guardian and mother to alienate the 1/3rd joint share of each minor daughters of Lake K.Ramakrishna in the petition schedule property regarding)

Between: K.Vani Sree W/o Late K.Ramakrishna, Hindu, House wife, aged 36 years, R/o D.No.20-6-9, Nimkampalli, Hindupur Mandal, Anantapur District.
.. **Petitioner**

and

Nil ..... **Respondents**

ప్రకటన

ఇందుమూలముగ యావన్మందికి తెలియజేయడమేమనగా పై నంబరు కేసులో అర్జీదారు కుమార్తెలైన 1) K.S.Sneha మరియు 2) K.S.Rakshitha మైనర్లకు తమ తండ్రి K.Ramakrishna మరణాంతరము Shedulde దాఖలా ఆస్తిపై 2/3 భాగము సంక్రమించి క్రింద కనపడిన ఆస్తిని ఇతరులకు విక్రయించుటకు జిల్లా కోర్టువారి అనుమతి కొరకు దాఖలాచేసుకొన్న అర్జీపై ఎవరికైన అభ్యంతరాలు ఆక్షేపణలు ఉన్న యెడల తేది 8-2-2023 10.30 గంటలకు పైకోర్టు నందు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు తెలుపగలరు. లేని యెడల పిటీషనరు మరియు కుమార్తెలు (Minor) దాఖలు చేసుకొన్న అర్జీమేరకు కోర్టు వారు తీర్మానింతురని తెలియజేయడమైనది.

Schedule

Property situated in RD and SRD of Hindupur within Hindupur Grama Polam and Hindupur Municipality.
Govt. Wet Part-II Sy.No.13-1 A.C.2.42 cts out of it A.C1.21 Out of it Plot No.9
Measuring: East to West: Northem side, 16 feet or 4.876 meters **East to West:** Southern side; 26 feet or 7.924 meters **North to South:** 40 feet or 12.192 meters, I.e total 98.33 Sq. Yards open Place.
Bounded by: East: Plot No.10, West: Property belongs to others, North: Plot No.24, South: 20 feet width layout road.
Valuation of the Property is Rs.3,25,000/-
(By order of the court)
Sri. M.Sudhakar & Sri B.Nagendra, Advocates, HINDUPUR.

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో అధికారులు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి వాహనదారుడు కృషి చేయాలని వన్ టౌన్ సీఐ సుబ్రమణ్యం సూచించారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపోలో మేనేజర్ మోహీలాల్‌నాయక్ అధ్యక్షతన రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ఉదయాన్నే బస్సు ఎక్కేటప్పుడు బస్సు కండిషన్ చెక్ చేసుకుని రోడ్డుపైకి తీసుకురావాలన్నారు అంతేకాకుండా ఏకాగ్రత డ్రైవింగ్ చేయాలని, వాహనం స్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ముఖ్యంగా మద్యం తాగి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని సూచించారు. డీఎం మోహీలాల్‌నాయక్ మాట్లాడుతూ ఆర్టీసీలో అతితక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకు డ్రైవర్లు తీసుకుంటున్న జాగ్రత్తలే కారణమన్నారు. జరిపోతే మనిషి తప్పిదాల వల్ల మాత్రమే 80శాతం రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తే వాహనంతోపాటు ఎదుట వాహనదారులు, పాదచారులు క్షేమంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రేమకుమార్, ట్రాఫిక్ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు, ఎంసీ వెంకటేశులు, హెడ్ గార్డ్ రామాంజనేయులు, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కెబి నాగార్జునరెడ్డి, డిపో చైర్మన్ సుమోహీన, నాయకులు బాబు, గ్యారేజ్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కదిరి : అప్రమత్తతో డ్రైవింగ్ చేసినప్పుడే ప్రమాదాలు నివారించవచ్చని ఎంవిఐ వరప్రసాద్, సిఐ మధు సూచించారు.

మాట్లాడుతున్న వన్ టౌన్ సీఐ సుబ్రమణ్యం

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా కదిరి ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రోడ్డు భద్రతలో కదిరి ఆర్టీసీ డిపో ఉద్యోగుల పాత్ర అభినందనీయమన్నారు. ప్రమాదాల నివారణలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ సిబ్బంది పాత్ర అమోఘమన్నారు. కదిరిలో నిర్దేశించిన పాయింట్లలోనే బస్సులు ఆపి పోలీసులకు సహకరించాలని కోరారు. డిపో మేనేజర్ బి.మైనోద్దీన్ మాట్లాడుతూ ప్రతి విషయంలో డ్రైవర్లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు హరిమోహన్, హరిత, రామకృష్ణ, అసోసియేషన్ నాయకులు ఎన్.వి.రమణ, బైరిశెట్టి, యాకూబ్‌ఖాన్, గంగరాజు, గోపాల్‌నాయక్, మల్లికార్జున, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిరువీధుల్లో విహరిస్తున్న ఖాద్రీశుడు

తిరువీధుల్లో దర్శనమిచ్చిన శ్రీవారు

ప్రజాశక్తి-కదిరి

రథసప్తమి సందర్భంగా శనివారం శ్రీమద్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి రథంపై విహరించారు. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు శ్రీవారి నిత్య కైంకర్యం, అస్థన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేష పుష్పాలంకరణ చేసి సూర్య, ప్రభవాహనంపై ఆశీనులను చేశారు. అనంతరం తిరుమాడా విధులో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. రథసప్తమి సందర్భంగా రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి, ఆలయ కమిటీ ఛైర్మన్ జెరిపిటి గోపాలకృష్ణ, పాలకమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా రథసప్తమి వేడుకలు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం రథసప్తమి సందర్భంగా ఏడు వాహనాల్లో స్వామివారు పురవీధుల్లో ఊరేగారు. ఇందులో భాగంగా ఆలయం నుంచి పట్టణ పురవీధుల్లో గంటకో వాహనంపై కొలువుదీరుతూ చెన్నకేశవస్వామి భక్తులకు దర్శనమిచ్చాడు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దాసెట్టి సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో తిరుమలలో జరిగినట్లు ధర్మవరంలో మొట్టమొదటి సారి ఒకేరోజు ఏడు వాహనాల్లో స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం 6గంటల నుంచి 7 గంటల వరకు సూర్యప్రభ వాహనం, 8గంటల నుంచి 9గంటల వరకు శేష వాహనం, 10 నుంచి 11 గంటల వరకు గరుడ వాహనం, 12 నుంచి 1 గంట వరకు హనుమంతవాహనం, 3 నుంచి 4 గంటల వరకు కల్పవక్ష వాహనం, 5 నుంచి 6గంటల వరకు సర్వభూపాల వాహనం, 7 నుంచి 8గంటల వరకు చంద్రప్రభ వాహనాలపై లక్ష్మీ చెన్నకేశవస్వామి పురవీధుల్లో ఊరేగడంతో స్వామికి భక్తులు హారతులు ఇచ్చారు. అలీఆగే పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వెం కటేశ్వరుడికి పట్టువస్త్రాలు, వివిధ పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అభిషేకాలు, అర్చనలు అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారిని సూర్యప్రభవాహనంపై పట్టణ పురవీధులగుండా మంగళ వాయిద్యాలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు చెన్నంశెట్టి జగదీశ్వర్‌ప్రసాద్, జింకా రాజేంద్రప్రసాద్, చెన్నంశెట్టి శ్రీనివాసులు, చెన్నంశెట్టి రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి

విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అచ్చెన్నాయుడుపై కేసులు పెట్టడం బాధాకరం

టిడిపి రాష్ట్ర కార్యనిర్మాహక కార్యదర్శి సవితమ్మ

ప్రజాశక్తి-పెనుకొండ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల బ్రహ్మరథం పట్టడంతో జీర్ణించుకోలేని సిఎం జగన్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుపై కేసులు పెట్టడం ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ విమర్శించారు. శనివారం పట్టణంలోని సవితమ్మ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఏవర్గం ప్రశాంతంగా లేదన్నారు. లోకేష్ అధికారం ఆశించి యాత్ర చేయడం లేదని, భావితరాల భవిష్యత్తు, యువత కోసం, ప్రజలకు భరోసా కల్పించేందుకు పాదయాత్ర ప్రారంభించారన్నారు. మీరు ఎన్ని కేసులు పెట్టినా పాదయాత్రను విజయవంతం చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాధవనాయుడు, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, త్రివేంద్రనాయుడు, మారుతీ, వాసుదేవరెడ్డి, మంజు పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులకు పరీక్షలు

పెనుకొండ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి విద్యార్థులకు శనివారం పరీక్షలు నిర్వహించారు. ఎన్‌సిసి ఆఫీసర్ వెంకట శ్రీనివాసులు ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సుబేదార్, సాగర్ చలార్, ప్రదీప్‌కుమార్, హవల్దార్, మహేష్‌కుమార్, సునీల్ హాజరై విద్యార్థులకు పరీక్షల్లో అవగాహన, కొలమానం, దేహదారుఢ్య పరీక్షలు, మ్యాప్ రీడింగ్, ఎస్టీ, బీసీ పరీక్షలు, ఎఫ్‌సిబిసి పరీక్షలు, వెపన్ ట్రైనింగ్, డ్రిల్ వంటి వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సహ ప్రధానోధ్యాయులు వేణుగోపాలాచార్యులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

గోరంట్ల : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్‌తో ఉత్తమ అవార్డు అందుకున్న తహశీల్దార్ రంగనాయకులను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సరోజానాయక్, అశ్వత్‌రెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ శంకర్‌రెడ్డి, గోరంట్ల సహకార సంఘం ఛైర్‌పర్సన్ శివశంకర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ నూర్ మహమ్మద్, నాయకులు రంగారెడ్డి, నరసింహమూర్తి, నాగభూషణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోతురాజు విగ్రహ ప్రతిష్టాపన

గాండ్లపెంట : మండల కేంద్రంలోని గంగా భవనాలయంలో శనివారం పోతురాజు విగ్రహ ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టకు మండల వ్యాప్తంగా గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జిని కలిసిన పెనుకొండ న్యాయవాదులు

పెనుకొండ : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి ప్రవీణ్‌కుమార్‌ను శనివారం పట్టణంలోని రోడ్లు, భవనాలు శాఖ అతిథి గృహంలో పెనుకొండ బార్ అసోసియేషన్ న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎజిపి ఎం.భాస్కర్‌రెడ్డి, న్యాయవాదులు అబూబాకర్, నాగార్జున, ఆసీఫ్, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులు, శ్రీరాములు, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జి ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న పెనుకొండ న్యాయవాదులు

ఫైబర్ సిలిండర్లను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-హిందూపురం

తక్కువ బరువుతో తేలికగా, ధృఢంగా ఉండే విధంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అందుబాటులోకి తీసుకొచ్చిన ఫైబర్ గ్యాస్ సిలిండర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు మనోజ్ కోరారు. ఈమేరకు శనివారం స్థానిక కార్యాలయంలో ఫైబర్ సిలిండర్‌కు సంబంధించి వివరాలను వెల్లడించారు. ఫైబర్‌తో తయారయ్యే ఈ సిలిండర్లు 10.5 కిలోల గ్యాస్ వేరియంట్లలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. సాధారణ సిలిండర్లు ఇనుముతో తయారై, చాలా బరువుగా ఉండి 14.2 కిలోల గ్యాస్ ఉంటుంది. బరువు ఎక్కువ కావడంతో వీటిని తరలించడం ఇబ్బందికరం ఉందన్నారు. అంతేగాకుండా చిలుము పట్టడం, వంట గదిలో నేలపై మరకలు పడటం వంటి సమస్యలు ఉంటాయన్నారు. అదే ఫైబర్ సిలిండర్లు తేలికగా ఉంటాయని, మోసుకెళ్లడం సులభం అవుతుందన్నారు. అలాగే చిలుము, మరకలు ఉండవన్నారు. మహిళలు కూడా సులువుగా మార్చుకోవచ్చన్నారు. పాత గ్యాస్ ఉన్న వారు దాన్ని వెనక్కి ఇచ్చేసి ఫైబర్ సిలిండర్లను పొందవచ్చన్నారు. కొత్తగా ఫైబర్ గ్యాస్ సిలిండర్ కనెక్షన్ పొందాలంటే డిపాజిట్ మొత్తం కింద రూ.3500 చెల్లించాలన్నారు. పాత సిలిండర్ వాడుతున్న వారు అయితే పాత సిలిండర్లను వెనక్కి ఇచ్చి, చెల్లించిన డిపాజిట్ మినహా మిగిలినది చెల్లిస్తే కనెక్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

సిలిండర్ల గురించి వివరిస్తున్న నిర్వాహకులు మనోజ్

మాజీ ఎమ్మెల్యే అనంతరెడ్డికి నివాళి

ప్రజాశక్తి-బత్తలపల్లి

దివంగత ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల అనంతరెడ్డి సేవలు అమోఘమని టిడిపి నాయకులు కొనియాడారు. అనంతరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలోని మాల్యవంతం గ్రామంలో ఉన్న ఆయన ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతరెడ్డి ఎమ్మెల్యేగా పనిచేసిన రోజుల్లో ధర్మవరం ప్రాంతంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాడని కొనియాడారు. అంతేగాకుండా ఈ ప్రాంత అభివృద్ధికి గోనుగుంట్ల అనంతరెడ్డిగారి కుటుంబం చాలా కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, సురేంద్రనాయుడు, అయ్యప్ప, నాగభూషణ, అనంతయ్య, ధర్మవరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు, సంఘాల సూరి, ఒసిరప్ప, వెంకటేష్, తిక్క స్వామి, రామాంజనేయులు, మైకు వన్నూరప్ప, పెద్దన్న, గోపాల్, ధరూరు రామకృష్ణ, గొలుసులు కృష్ణ, రాముడు, తదితరులు పాల్గొన్నారు.



అనంతరెడ్డిని నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

సమస్యల పరిష్కారానికే 'గడపగడపకూ'

ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, ఎమ్మెల్సీ ఇక్బాల్

ప్రజాశక్తి-నల్లచెరువు

ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని మల్లిరెడ్డిపల్లి, కమ్మవారిపల్లి, బోయపల్లి, గురికానిపల్లి, కుమ్మరవాండ్లపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి రాకమునుపు ఏఏ హామీలు ఇచ్చారో... అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలోనే 98.55 శాతం హామీలను అమలు చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. కులం, మతం, వర్గం పార్టీలకు సంబంధం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్లు సంక్షేమ పథకాలను చేరవేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గంగాదేవి, వెంకటరెడ్డి, ఎంపిటిసి లక్ష్మీదేవి, నరసింహారెడ్డి, శివారెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

హిందూపురం : పురపాలక సంఘంలోని మోడాల్ కాలనీని అన్నివిధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ తెలిపారు. శనివారం పురపాలక సంఘంలోని 12వ వార్డు మోడాల్ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ అధికారంలో వచ్చాక ప్రవేశపెట్టిన అమ్మఒడి, విద్యాదీవెన, చేయూత, రైతు భరోసాతోపాటు మహిళల కోసం అనేక పథకాల కారణంగా ప్రజలు ఆర్థిక భరోసా పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డిఎస్ ఇంద్రజ, వైస్‌ఛైర్మన్ జబీవుల్లా, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ రహమత్‌బీ, కౌన్సిలర్ మల్లికార్జున, వైసిపి నాయకులు, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



పురంలో ప్రజలకు కరపత్రాలను అందించి సంక్షేమ పథకాల గూరించి వివరిస్తున్న ఎమ్మెల్సీ ఇక్బాల్

మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

నేరాలు ఘోరాలు

కేబుల్ వైర్ చోరీ కేసు ఛేదింపు

ప్రజాశక్తి-బుక్కపట్నం

మండల పరిధి లోని చిలకల గడ్డపల్లి, మధిర బైలు గ్రామాల్లో రైతుల మోటార్ బావుల వద్ద కేబుల్ వైర్ చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈమేరకు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పుట్టపర్తి రూరల్ సీఐ జయనాయక్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చిలకలగడ్డపల్లి, మధిర బైలు గ్రామాల్లో కేబుల్ వైర్ దొంగలించినట్లు ఈనెల 26, 27వ తేదీల్లో రైతులు చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నరసింహుడు కేసు నమోదు చేశాడు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ టీంతో కేసు దర్యాప్తు చేస్తుండగా లింగప్పగారిపల్లి గ్రామానికి చెందిన చంద్రబాబు, నరేష్‌ను విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. వెంటనే నిందితుల నుంచి 200 మీటర్ల బోరు బావుల వైరు, ఒక మోటార్ వెహికల్ స్వాధీనం చేసుకుని పుట్టపర్తి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. కాగా కేసును రెండు రోజుల వ్యవధిలోనే ఛేదించినందుకు పుట్టపర్తి డీఎస్పీ యశ్వంత్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రమణ, సిబ్బంది కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న పుట్టపర్తిరూరల్ సిఐ జయనాయక్

36 కోళ్లు అనుమానాస్పద మృతి

రొద్దం : మండలంలోని చెరుకూరు గ్రామం బీసీ కాలనీలో నివాసం ఉంటున్న 56మందికి చెందిన 36 కోళ్ల వరకు మృతి చెందినట్లు బాధితులు వాపోయారు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. ఒక్కసారిగా భారీ స్థాయితో కోళ్లు మృతిచెందడం పట్ల స్థానికులు భయాందోళన గురవుతున్నారు. ఎవరైనా విషప్రయోగం చేశారా.. అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు స్పందించి విచారణ చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

మృతిచెందిన కోళ్లు

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

ధర్మవరం టౌన్ : విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత లక్ష్యంతో చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుం దని సీఐ సుబ్రమణ్యం తెలిపారు. శనివారం పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలన్నారు. లక్ష్యం పెట్టుకుని చేరుకునేందుకు పట్టుదలతో పని చేయాలన్నారు. అనంతరం ద్వితీయ, తతీయ విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు సాధారంగా ఆహ్వానం పలికారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ముసలిరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం

అవార్డు గ్రహీతలకు సన్మానం

పరిగి : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఉత్తమ అధికారులు అందుకున్న ఉద్యోగులను యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యులు శనివారం సన్మానించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ విద్యాశాఖ అధికారిగా అవార్డు పొందిన లక్ష్మీదేవి, కొడిగెనహళ్లి డిజిటల్ అసిస్టెంట్ ఇమ్రాన్‌ఖాన్, డివిజన్ స్థాయిలో రెవెన్యూ శాఖలో అవార్డు పొందిన తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనరసింహం, జూనియర్ అసిస్టెంట్ రఫీక్, మండల సర్వేయర్ సుమిత్ర, సచివాలయ విఆర్ఓ సుహేబ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబా ఫక్రుద్దీన్, యుటిఎఫ్ నాయకులు మహంతేష్, సుల్తాన్, శ్రీనివాసులు, ఆఫీజ్, శంకర్, జయేంద్ర, మురళి, అనిల్, వరప్రసాద్, పలువురు పాల్గొన్నారు.

30 నుంచి మారెమ్మ దేవత ప్రతిష్టాపన ఉత్సవాలు

గుడిబండ : ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు మండల కేంద్రంలో తుమ్మల మారెమ్మ దేవత ప్రతిష్టాపన మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు జిబి. సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రం సమీపంలోని ఓ పొలిమేరలో వెలసిన మారెమ్మ అమ్మవారికి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 30న సోమవారం ఆలయ ప్రవేశం అంకురార్పణం తీర్థ ప్రసాద వినియోగం, 31న మంగళవారం ధ్వజారోహణం నవగ్రహ వాస్తుహోమాలు, తీర్థ ప్రసాద వినియోగం, ఫిబ్రవరి 1 బుధవారం శివాచార్య మహాస్వాములతో నేత్రోనిలనం, ప్రాణ ప్రతిష్ట, విమాన గోపుర కలశ స్థాపన మహోత్సవం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేయనున్నట్లు తెలిపారు. కావున భక్తులు, గ్రామపెద్దలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకాంతరెడ్డి ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల స్థానిక కళాశాలలో శనివారం ఘనంగా సన్మానించారు. గణతంత్రదినోత్సవ సందర్భంగా కలెక్టర్ బసంతకుమార్‌తో అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. ఈసందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పుట్టపర్తి అర్బన్ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జిల్లా ఎన్‌సిడి వైద్య అధికారి డాక్టర్ నివేధిత తెలిపారు. శనివారం స్థానిక అర్బన్ ఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది పట్టణంలోని ఉన్నత పాఠశాలల, సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహాల్లో పర్యటించి రక్తహీనత, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆరోగ్య కేంద్రంలో టీకా, గర్భిణులు, బాధితులకు అందిస్తున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సులభంగా, తక్కువ ఖర్చుతో ఆకుకూరలు, కాయగూరలు ఎక్కువగా తీసుకుని ఆరోగ్యవంతులుగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఫణీంద్ర, సిహెచ్ఓ నగేష్, సూపర్‌వైజర్ నాగరత్న, హాస్టల్ అధికారిణి శ్రీదేవి, ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి వాసవీ కన్యకాపరమేశ్వరి మహోత్సవాలు

గోరంట్ల : పట్టణంలో వెలసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి రజిత మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆర్యవైశ్య సంఘం సభ్యులు కోరారు. ఈమేరకు శనివారం పట్టణంలోని వాసవీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయం నిర్మించి 25 సంవత్సరాలు పూర్తయినందువల్ల ఫిబ్రవరి 1 నుంచి మూడు రోజులపాటు రజితోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు సూర్యప్రకాష్, అధ్యక్షులు బలరాం గుప్తా, ఉపాధ్యక్షులు జనార్ధన్‌గుప్తా, సెక్రటరీ నందగోపాల్, కోశాధికారి మాధవ్‌గుప్త, డైరెక్టర్లు మంజునాథ్, రాధాకృష్ణ, దినేష్, హరీష్‌బాబు, బైసాని కృష్ణ, లక్ష్మి, నాగరాజు, గోపాలకృష్ణయ్య, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు